# క్షణ క్షణం.. నిఘా నేత్రం

- నిత్య పర్యవేక్షణ.. కేసుల ఛేదన
- శాంతిభద్రతల పరిరక్షణ.. నేరాల నియంత్రణపై పోలీసుశాఖ నజర్
- ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం
- మూడో నేత్రం..దర్యాప్తునకు దోహదం..


కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసిన సీసీ కెమెరాలు



నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 2: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా నిఘా వ్యవస్థను పటిష్టం చేసింది. హైదరాబాద్ తరహాలో నిజామాబాద్ పోలీసు కమిషనరేట్‌లో పరిధిలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు, మున్సిపాలిటీ పరిధిలో సీసీ కెమెరాలను అనుసంధానం చేశారు. దీంతో ఏ ప్రాంతంలో నేరాలు జరిగినా కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నియంత్రించడంతోపాటు త్వరగా పట్టుకునేందుకు, కేసులను ఛేదించేందుకు దోహదపడుతుంది.

**నగరంలో 160 సీసీ కెమెరాలు అనుసంధానం**

నగరంలో ఏర్పాటు చేసిన 160 సీసీ కెమెరాలను ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేశారు. ఇందులో 132 కెమెరాలు నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయగా.. మిగతా 28 కెమెరాలు ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేశారు. 28 కెమెరాలు భద్రతా నియమాలను(ట్రాఫిక్ రూల్స్) ఉల్లంఘించిన వారికి జరిమానా విధించేందుకు ఉపకరిస్తున్నాయి. హైదరాబాద్ నగరం తర్వాత రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లాలో ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు సత్ఫలితాలనిస్తున్నది.

**కేసుల ఛేదనలో కీలకం**

ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని పోలీసు అధికారులు చెబుతుంటారు. జిల్లా వ్యాప్తంగా పోలీ స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కాకుండా పోలీసుల సలహాలు, సూచనల మేరకు వీడీసీలు, గ్రామ పంచాయతీ బాధ్యులు, పలు కమిటీలు, సంఘాల ఆధ్వర్యంలో సుమారు 10 వేల వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎక్కడైనా ఏ చిన్నపాటి సంఘటన, దోపిడి, హత్య, చైన్‌స్నాచింగ్ లాంటి ఘటనలు జరిగినా..ఈ కేసులను సులువుగా ఛేదించడానికి సీసీ కెమెరాలు పక్కా ఆధారాలుగా సహకరిస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు జిల్లాలో జరిగిన మూడు హత్యలు, వాహనాలు చోరీ కేసులను సీసీ కెమెరాల సాయంతో పోలీసులు ఛేదించడం గమనార్హం.

**నేరాల నియంత్రణపై సమీక్ష**

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలు, వాటి పురోగతికి సంబంధించిన వివరాలను ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలతో ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు సైతం కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించేందుకు అవసరమైన టెక్నాలజీని జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్లలో అందుబాటులో ఉంచారు. దీంతో సిబ్బంది మొత్తం ఒకేసారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో పని చేస్తున్నాయి.

### అందరి సహకారంతో నేరాల నియంత్రణ..



నిజామాబాద్‌ను నేరరహిత జిల్లాగా మార్చేందుకు అందరి సహకారం అవసరం. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా తాము ఉండే ప్రాంతాలు, గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి చొరవ తీసుకోవాలి. ఎక్కడ ఎలాంటి నేరం జరిగినా ఆ కేసును ఛేదించడంలో పోలీసులకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయి.

**-కల్మేశ్వర్ సింగేనవార్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్**

## నగరంలో ఛేదించిన కేసుల వివరాలు..



- జిల్లా కేంద్రంలో పూసలగల్లీలో 13 నెలల క్రితం ఓ నగల దుకాణం యజమాని షాపు మూసివేసి ఇంటికి వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆయన కళ్లలో కారం కొట్టి, యజమాని నుంచి బంగారునగలు, నగదును ఎత్తుకెళ్లారు. దుండగులకు సంబంధించిన ఎలాంటి సమాచారం పోలీసులకు లభ్యం కాకపోవడంతో ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. అందులో దుండగుల ఆనవాళ్లను గుర్తించి, దర్యాప్తు చేసి వారిని పట్టుకున్నారు.
- నాల్గోటౌన్ పరిధిలోని ఆర్యనగర్ నుంచి వినాయక్‌నగర్ ప్రధాన రోడ్డులో గతేడాది నవంబర్ 4వ తేదీన ముసుగు ధరించిన దుండగులు వరుసగా నాలుగు షాపుల షట్టర్ల ధ్వంసం చేసి, నగదుతోపాటు విలువైన వస్తువులు ఎత్తుకెళ్లిపోయారు. ఈ కేసులో అక్కడ షాపుల బయట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా దుండగుల కదలికలను పోలీసులు గుర్తించగలిగారు.



- ఇటీవల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖలీల్‌వాడిలోని ఉన్న ఓ ప్రైవేట్ దవాఖానకు బురఖా ధరించిన ఇద్దరు మహిళలు వచ్చి.. ఓ పేషెంట్‌కు సంబంధించిన హ్యాండ్ బ్యాగ్‌తో పాటు అందులోని నగదు, మెడలోంచి బంగారు గొలుసును తెంచుకుపోయారు. ఈ దృశ్యాలు దవాఖానలో ఉన్న సీసీ కెమెరాల్లో నిక్షిప్తం కావడంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు.
- వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2022 అక్టోబర్‌లో ఓ వ్యక్తి బ్యాంకు నుంచి నగదు డ్రా చేసుకొని వెళ్తూ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో ఓ ఇంటి ముందు ద్విచక్రవాహనం (యాక్టివా) నిలిపి లోపలికెళ్లాడు. అతడిని బ్యాంకు నుంచి వెంబడిస్తున్న దుండగులు వాహనం డిక్కీ నుంచి రూ. 3 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. ఈ దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డు కాగా.. వాటి ఆధారంగా పోలీసులు నిందితుల కోసం వేట ప్రారంభించారు.



## బాధిత కుటుంబానికి అండగా ఉంటా..


రాజాగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- బెజ్జోరాలో రెండురోజుల క్రితం బీఆర్ఎస్ కార్యకర్త ఆత్మహత్య
- బాధిత కుటుంబానికి వేముల పరామర్శ

భీమ్‌గల్, డిసెంబర్ 2: మండలంలోని బెజ్జోరా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తునిగండ్ల రాజాగౌడ్ ..బీజేపీ నాయకుల బెదిరింపులకు భయపడి, తీవ్ర మనస్తాపానికి గురై ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాజాగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తాను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. రాజాగౌడ్ ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్‌రెడ్డి, జడ్పీటీసీ రవి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మొయిజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, సర్పంచ్ ప్రతిభ సుమన్, ఎంపీటీసీ నర్సయ్య, నాయకులు ఉన్నారు.

మాయమాటలు చెప్పి..

## వృద్ధురాలి నుంచి బంగారం చోరీ

ఆర్మూర్ టౌన్, డిసెంబర్ 2: పింఛన్ మంజూరైందంటూ మాయమాటలు చెప్పి ఓ వృద్ధురాలి నుంచి బంగారం ఎత్తికెళ్లిన సంఘటన పట్టణంలోని నాల్గో వార్డులో శనివారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు.. నాల్గో వార్డులోఉంటున్న సాహెబ్ గారి రాజుబాయి అనే వృద్ధురాలి వద్దకు ఓ దుండగుడు శనివారం వచ్చాడు. మీకు పింఛన్ మంజూరైంది.. మీ ఫొటో తీసుకోవాలి.. ఒంటిపై ఉన్న బంగారం తీసివేయాలని చెప్పి నమ్మించాడు. దీంతో సదరు వృద్ధురాలు రెండున్నర తులాల బంగారం తీసివేసి ఒక పేపర్‌లో చుట్టిపెట్టింది. ఇదే అదనుగా భావించిన దుండగుడు పేపర్‌లో చుట్టిన బంగారం తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో వృద్ధురాలు లబోదిబో మంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**డాక్యుమెంట్ పోయినది**

నేను సైల్‌సింగ్ (Sail Singh) తండ్రి పేరు: ప్రతాప్‌సింగ్ (Prathap Singh) ఇ.నెం. 2-10-915, వీక్లిబజార్, నిజామాబాద్. నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ రిజిస్టర్ నెం. 6828/08 తేది:18-11-2008 గలవి. నేను బస్టాండ్ ఏరియా నుండి మార్వాడిగల్లికి బైక్ మీద వెళ్లె సమయంలో మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినవి. కావున దొరికినవారు ఈ నెంబర్‌కు తెలియజేయండి. సెల్: 9177748150

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830. NT-314461

**WANTED**

★హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం||. హేమ హోంకేర్: 7330746999. NT-320941-All

**WANTED**

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-314353



**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.